ప్రజాశక్తి

ఆదివారం 7 ఏప్రిల్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పెదకూరపాడుకు ఐటి పార్కు తెస్తాం



- కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీ ఇస్తాం
- ప్రజాగళం సభల్లో చంద్రబాబు హామీలు
- టిడిపిలో చేరిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/ సత్తెనపల్లి/క్రోసూరు

ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు శనివారం రాత్రి పల్నాడు జిల్లా పెదకూరపాడు, సత్తెనపల్లిలో జరిగిన ప్రజాగళం సభల్లో పాల్గొన్నారు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలకు పలు హామీలిచ్చారు. పెదకూరపాడులో ఐటి పార్కు తెస్తామని, ఇంటి నుంచి పని చేసుకునే అవకాశం ఇస్తామని చెప్పారు. ప్రతి ఇంటికీ ట్యాప్ ద్వారా తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. జాబ్ రావాలంటే బాబురావాలని యువకుల చేత నినాదాలు చేయించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఉద్యోగం లేని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామన్నారు. సంపద సృష్టించే పార్టీ టిడిపి అయితే రాష్ట్ర సంపదనను నాశనం చేసిన పార్టీ వైసిపి అన్నారు. సచివాలయం ఉద్యోగస్తుల ద్వారానే ఇంటికే పింఛన్లు అందిస్తామని, పింఛను మొత్తం రూ.4 వేలకు పెంచుతామని అన్నారు. ఈ ఏప్రిల్ నుంచి పెంచిన పింఛన్లు ఇస్తామన్నారు. జులైలో ఒక్కొకరికి రూ.3 వేలు అదనంగా ఇస్తామన్నారు. పెదకూరపాడులో టిడిపి నుంచిపోటీ చేసే అవకాశం కోల్పోయిన మాజీ ఎమ్మెల్సీ కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపై ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఇళ్లస్థలాల పేరుతో భూములు కాజేశారని, తెలంగాణ నుంచి మద్యం తెచ్చి విక్రయిస్తున్నారని, ఇసుకను దోపిడీ చేస్తున్నారని అన్నారు. తాను గెలిస్తే టిడిపిలోకి వెళతానని శంకరరావు చెప్పుకుంటున్నట్టు తన దృష్టికి వచ్చిందని నంబూరు శంకర్రావును టిడిపిలో చేర్చుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఎస్‌సి వర్గీకరణకు ఎన్‌డిఎ కట్టుబడి ఉంటుందని సత్తెనపల్లి సభలో అన్నారు. సుప్రీంకోర్టులో కేసు పరిష్కారం కాగానే ఎబిసిడిగా విభజనకు కృషి చేస్తామన్నారు. సత్తెనపల్లిలో ఎమ్మెల్యే అంబటి రాంబాబు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే కొండమోడు-పెరేచర్ల రహదారి నిర్మాణం వెంటనే చేపడతామన్నారు. సత్తెనపల్లి-అచ్చంపేటలో రైల్వే గేటు వద్ద బ్రిడ్జినిర్మాణం, నకరేకల్లు అమరావతి రోడ్డునిర్మాణం, అమరావతి

2లో



ఎండల్లో.. ఎండిన డొక్కలతో..

- పరదా గుడారాల్లోనే వలస కూలీల అవస్థ
- తాగునీరు, విద్యుత్ సదుపాయాలకూ నోచని దైన్యం
- కర్నూలు నుండి పొట్ట చేతపట్టుకుని మాచర్లకు

ప్రజాశక్తి-మాచర్ల

కరువు ప్రాంతంగా పేరొందిన పల్నాడు ప్రాంతానికి కర్నూలు ప్రాంతం నుండి మిర్చి కోతలకు మాచర్ల మండలానికి కొన్ని కుటుంబాలు వలసొచ్చాయి. వీరంతా పొలాల్లోనే తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారు. కర్నూలు జిల్లా ఆలూరు తాలూకానుండి బతుకుతెరువు కోసం వీరు ప్రతి ఏడాది ఈ ప్రాంతానికి వస్తూంటారు. ఈ ఏడాది కూడా దాదాపు రెండు నెలలు క్రితం 15 కుటుంబాలు ఈ ప్రాంతానికి వచ్చాయి. బోయ సామాజిక తరగతికి చెందిన వీరంతా పిల్లలు సహా కుటుంబాలతో వస్తూంటారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువగా ఉండటంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, రోగాల బారిన పడుతున్నామని వలస కూలీలు ఆవేదనకు గురవుతున్నారు. కూలిడబ్బంతా ఆస్పత్రి, మందులకు అయ్యేలా ఉందని భయపడుతున్నారు. దగ్గర్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీకి గురవడంతో బోర్లు పనిచేయక నీరు కూడా దూరం నుండి తెచ్చుకోవాల్సి వస్తోంది. కనీసం బల్బు పెట్టుకోవటానికి కూడా వీలుకుదరక చిమ్మచీకట్లో ఉంటున్నామని, పాములు, తేళ్ల మధ్య భయంగా బతుకుతున్నారు. మండిగిరి లక్ష్మీ, నక్కలదొడ్డి సుబ్రహ్మణ్యం, రామాంజమ్మ, అంజనమ్మలు మాట్లాడుతూ ఈ ఏడాది కోతలుకూడా పూర్తయ్యాయని, గతంలో ఉన్నంత కాపు ఈ ప్రాంతం లేదని, వచ్చిన కొద్ది మొత్తం కూలితోనే మరికొన్ని రోజుల్లో సొంతూళ్లకు వెళ్తామని చెబుతున్నారు.

ప్రతిరోజూ తాగునీరు సరఫరా చేయాలి

- సాగర్ జలాలతో చెరువులు, స్టోరేజి ట్యాంకును నింపండి
- ప్రతి ఇంటికీ నెలకు రూ.300 అదనపు నీటి భారం
- ప్రధాన కూడళ్లలో చలువ పదిళ్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ

6లో

పల్నాట.. చుక్క నీటికి కటకట..

- అడుగంటిన బోర్లు.. ఎండిపోయిన చెరువులు.. పని చేయని పంపులు..
- 16 మీటర్లకు పడిపోయిన భూగర్భ జలాలు - చెంతనే కృష్ణా నది ఉన్నా తీరని దాహం

4లో

ఆ మరణాలకు కారణం ఏమిటి?

మాతాశిశు మరణాలపై పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి సమీక్ష



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాతాశిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు గర్భిణుల ఆరోగ్యంపై వైద్యులు దృష్టి పెట్టాలని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ బి.రవి చెప్పారు. మాతాశిశు మరణాలపై జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డులోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో శనివారం సమీక్షించారు. డాక్టర్ బి.రవి మాట్లాడుతూ శ్రీరాంపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గురజాల పరిధిలో జరిగిన ఒక మాతృ మరణం, కరాలపాడు, ఈపూరు మండలం ముప్పాళ్ల వడ్డెర కాలనీ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిల్లో సంభవించిన మాతాశిశు మరణాలపై చర్చించారు. కారణాలను

2లో



రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆదివారం సాయంత్రం) : 6.27

సహరీ (సోమవారం ఉదయం) : 4.41

లంచం అడిగారని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-తెనాలి



'వ్యవసాయ పనుల నిమిత్తం ఫైనాన్స్‌లో ట్రాక్టర్ కొనుగోలు చేశా. అది అపహరణకు గురైంది. ట్రాక్టర్ గుర్తించి పోలీసులు పిలిపించారు. కానిస్టేబుల్‌తో మాట్లాడాలని ఎస్సై చెప్పారు. అతనితో మాట్లాడితే ట్రాక్టర్ అప్పగిచేందుకు రూ.2 లక్షలు అడిగాడు. ఇవ్వలేనంటే దుర్భాషలాడాడు. అవమానం భరించలేక పురుగుమందు తాగా.'

ఈదా బసివిరెడ్డి, గుదిబండివారిపాలెం.



'గతనెల 25న మానాన ట్రాక్టర్ కొన్నాడు. ఈనెల 2న రాత్రి అపహరణకు గురైంది. దీనిపై వెంటనే ఫిర్యాదు చేసేందుకు స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐని కలిస్తే, వెతకండి..దొరక్కపోతే కేసు రిజిస్టర్ చేద్దామన్నారు. మూడున ఉదయం కూడా స్టేషన్‌కు వెళితే ఫిర్యాదు తీసుకోలేదు. ఐదున ట్రాక్టర్ దొరికిందంటూ స్టేషన్‌కు పిలిపించారు. ట్రాక్టర్‌తో పాటు 9 మందిని కూడా తీసుకువచ్చారు. కానిస్టేబుల్ ద్వారాం రూ.2లక్షలు లంచం అడిగారు. దీంతో ఆయన పురుగుమందు సేవించాడు. కొల్లిపర పిహెచ్‌సిలో ప్రథమ చికిత్స అనంతరం తెనాలి జీజిహెచ్‌కు తరలించాం. ఈలోగా ట్రాక్టర్‌ను పోలీసులు మా ఇంటివద్దకు తెచ్చినట్లు ఇంట్లో వాళ్లు ఫోన్ చేశారు'.

ఈదా రామిరెడ్డి, గుదిబండివారిపాలెం.



'పోలీసులపై ఆరోపణలు సరికాదు. ట్రాక్టర్ అపహరణకు గురైనట్లు సమాచారం రాగానే దానిపై ఆరాతీశాం. తీరా చూస్తే వారి బంధువులే దానిని తీసుకువెళ్లారు. ఈదా బసివిరెడ్డికి, ట్రాక్టర్ తీసుకువెళ్లిన వారికి మధ్య ఆర్థిక లావాదేవీలున్నాయి. అందుకే వాళ్ల ట్రాక్టర్ తసుకెళ్లారు. మా నోటీసుకు రావటంతో దానిని తెప్పించి అప్పగించాం. అయితే ఆర్థిక లావాదేవీలపై మధ్యవర్తిత్వం నడిపిన వారే బంధువులకు చెల్లించాల్సిన సొమ్ములో కనీసం రూ.2 లక్షలైనా చెల్లించాలని కోరారు. అది పోలీసులు అడిగినట్లుగా సృష్టించి ఆరోపిస్తున్నారు.

ఎస్ రవీంద్రారెడ్డి, ఎస్ఐ, కొల్లిపర

కొల్లిపర మండలం గుదిబండివారిపాలేనికి చెందిన ఈదా బసివిరెడ్డి నాలుగెకరాల్లో వ్యవసాయం చేస్తాడు. వ్యవసాయ పనుల నిమిత్తం గతనెల 25న ట్రాక్టర్ కొనుగోలు చేశాడు. యథావిదిగా ఈనెల 2న పొలం పనులు ముగించుకుని వచ్చి, ట్రాక్టర్‌ను ఇంటి ముందు నిలిపి

2లో



మంత్రి భార్య, కుమార్తె ప్రచారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మంత్రి అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి, కుమార్తె మనోజ్ఞ సత్తెనపల్లిలోని ఒకటోవ వార్డులో శనివారం ఇంటింటికి ప్రచారం చేపట్టారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన వైసిపికి అండగా ఉందామని కోరారు. జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ఇంటి వద్దకు పాలన, ఇంటింటా సంక్షేమం కొనసాగుతాయన్నారు. వాలంటీర్ల వ్యవస్థ పట్ల కూటమి నేతలంతా కలిసి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, వారి తీరుతోనే పింఛనుదారులకు ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. అంబటి రాంబాబును మళ్లీ ఎమ్మెల్యేగా నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి అనిల్ కుమార్ యాదవ్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గీతాహసంతి, మహిళా కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వైపిపి నాయకులు పాల్గొన్నారు.



సిఎం, సిఎస్‌పై హత్యానేరం కేసు పెట్టాలి : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ : పింఛను మరణాలన్నీ సీఎం జగన్, అధికార వైసిపి హత్యలేనని కూటమి తరుపున వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు విమర్శించారు. పట్టణంలోని 27వ వార్డులో శనివారం ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాలిచ్చారు. 1.34 లక్షల మంది వరకు ఉన్న గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో, మిగిలిన రెవెన్యూ యంత్రాంగంతో పింఛన్లను ఇళ్లకే వెళ్లి ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. పంపిణీకి అవకాశం ఉన్నా కుట్ర పూరితంగానే ప్రాణాల్ని బలిపెట్టారని దుయ్యబట్టారు. కొన్ని సాధారణ మరణాలనూ పింఛన్ల కారణంగానే అని చెబుతూ శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సిఎంతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపైనా హత్యానేరం కింద కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి రాగానే పట్టణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా దుస్తులు ఇస్త్రీ చేసి స్థానికులను ఆకట్టుకునేందుకు జీవీ ఆంజనేయులు ప్రయత్నం చేశారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, టిడిపి నాయకులు ఎం.శివప్రసాద్, అయుబ్‌ఖాన్, షమీమ్ ఖాన్, జి.కోటేశ్వరరావు, జి.శ్రీను, రాంబాబు, సాహెబ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్సు ప్రయోగాల్లో చాటిన బొగ్గరం జెడ్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఈపూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ప్రయోగాల పోటీల్లో మండలంలోని బొగ్గరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వీరప్పయ్య శనివారం తెలిపారు. విద్యార్థిని బి.స్వాతి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించగా, పి.చెన్నకేశవ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించినట్లు చెప్పారు. వీరికి సహకరించిన పాఠశాల సైన్స్ ఉపాధ్యాయిని లక్ష్మీ నరసమ్మను పిఎంసి కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.



పెదకూరపాడుకు ఐటి పార్కు తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని అభివృద్ధి చెందితే సత్తెనపల్లికి అన్నిసదుపాయాలు వస్తాయన్నారు. గుంటూరు, కృష్ణాజిల్లాల వారు అమరావతిని కాపాడుకోవాలన్నారు. రాజధాని వస్తే సంపద, ఉపాధి వస్తుందన్నారు. ప్రపంచంలోనే ఆదర్శ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామన్నారు. ఐకమత్యంగా ఆమరావతిని అభివృద్ధి చేసుకోవాలన్నారు.

సత్తెనపల్లి సభలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితోపాటు ఆయన కుమారుడు జంగా కోటయ్య, భూషణం చెన్నయ్య, హరీష్ తదితరులు టిడిపిలో చేరారు. చంద్రబాబునాయుడు వీరికి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, సత్తెనపల్లి నుండి కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.



ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

రేవేంద్రపాడులో లోకేష్ 'రచ్చబండ'

ప్రజాశక్తి - దుగ్గిరాల : ముఖ్యమంత్రి జగన్ బ్లూ బటన్ నొక్కి మీ ఖాతాలో పది రూపాయలు జమ చేస్తే రెడ్ బటన్ నొక్కి మీ నుండి 100 రూపాయలు వసూలు చేస్తున్నారని కూటమి తరుపున మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ విమర్శించారు. మండలంలోని రేవేంద్రపాడులో శనివారం సాయంత్రం నిర్వహించిన రచ్చబండలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి బటన్ నొక్కి పెంచిన కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులు, చెత్త పన్ను పెంచిన క్వార్టర్ మందుల ద్వారా ఇచ్చిన దానికి పది రెట్లు వసూలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి గుంతల పథకాన్ని అమలు చేస్తున్నారని రోడ్లు ఎక్కడున్నాయో వెతుక్కోవాల్సి వస్తోందని ఎద్దేవ చేశారు. అధ్వానమైన రోడ్ల కారణంగా అనేకమంది ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు రేపేంద్రపాడు బ్రిడ్జికి నిధులు కేటాయించాలని, అయితే వైసిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రిడ్జి పనులు రద్దు చేశారని అన్నారు. ఎమ్మెల్యే ఆర్కే నటనలో బాలయ్య, పవన్ కల్యాణ్‌తో పోటీ పడతారని ఎద్దేవ చేశారు. వారు ఓట్ల కోసం వస్తే ఇచ్చిన హామీల కోసం నిలదీయాలన్నారు. స్థానిక ముస్లిములు కమ్యూనిటీ హాల్‌తో పాటు సిఎఎను ప్రత్యేకంగా ప్రస్తావించారు. లోకేష్ స్పందిస్తూ సిఎఎకు రాజ్యసభలో విజయ్‌సాయిరెడ్డి మద్దతిచ్చారని అన్నారు. మూడు పార్టీలు కలిసి కలిసికట్టుగా మైనార్టీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాపాడుకుంటామని అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు కె.శ్రీఅనిత, నాయకులు జి.వెంకటరావు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లంచం అడిగారని ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఉంచారు. అర్ధరాత్రి 12 గంట సమయంలో అపహరణకు గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు కొల్లిపర పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. విషయం ఎస్ఐ రవీంద్రారెడ్డికి చెప్పారు. అయితే ముందు వెతకాల్సిందిగా వారికాయన సూచించారు. ఈ నేపథ్యంలో మూడో తేదీన కూడా స్టేషన్‌కు వెళ్లి పిర్యాదు చేసే ప్రయత్నం చేసినా స్వీకరించలేదని బసివిరెడ్డి కుమార్డు రామిరెడ్డి చెబుతున్నారు. కేసు నమోదు చేయకుండానే ట్రాక్టర్ అదృశ్యంపై ఎస్ఐ రవీంద్రారెడ్డి ఆరా తీశారు. మొత్తం మీద శుక్రవారం ట్రాక్టర్‌తో పాటే దానిని తీసుకువెళ్లిన 9 మందిని స్టేషన్‌కు తీసుకువచ్చారు. ట్రాక్టర్ లభించిందంటూ బసివిరెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో తండ్రీ కొడుకులు ఇరువురూ స్టేసన్‌కు వెలితే కానిస్టేబుల్ శ్యామ్‌తో మాట్లాడాల్సిందిగా ఎస్ఐ సూచించారని, అతనితో మాట్లాడితే దాదాపు రూ.10 లక్షల ట్రాక్టర్ వెతికి తెచ్చాం కదా..మాకేంటి.. రూ.2 లక్షలివ్వాలి అని అడిగనట్లు బాధిత తండ్రీకొడుకులు చెబుతున్నారు. దానికి నిరాకరించటంతో బసివిరెడ్డిని తీవ్ర పదజాలంతో కానిస్టేబుల్ దూషించాడని, భరించలేక పురుగుమందు సేవించటంతో ముందు తనను కొల్లిపర పిహెచ్‌సికి, అక్కడి నుంచి రాత్రి 9 గంటల సమయంలో తెనాలి జిజిహెచ్‌కు తరలించినట్లు బసివిరెడ్డి వెల్లడించారు. ఇదే విషయన్ని ఆయన కుమారుడు రామిరెడ్డి కూడా చెబుతున్నాడు. విషయం తారాస్థాయికి చేరుతున్నట్లు గమనించిన పోలీసులు గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్‌ను బాధితుని ఇంటికి చేర్చినట్లు తెలిసింది. అయితే లంచం అంశాన్ని ఎస్ఐ ఖండించారు. ఇదిలా ఉండగా ఇటీవల మున్నంగిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న మాఫియా దాడికి తెగబడిన విషయంలోనూ ఎస్ఐ పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. అసలు నిందితులను కేసు నుంచి తప్పించారని, కేసు నమోదులో కూడా అవకతవకలున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు తాజాగా రూ.2 లక్షల లంచం డిమాండ్ చర్చనీయాంశమైంది. దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

ఆ మరణాలకు కారణం ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వైద్యాధికారులు కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుండి హాజరైన గైనకాలజిస్ట్, అనస్తీషియన్, చిన్నపిల్లల వైద్యులను విచారణ చేసి మరణాలకు దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులను తగు పోషకాహారం తీసుకునే విధంగా తగిన సమయానికి అన్ని పరీక్షలూ చేయించుకునేలా ఎఎన్ఎంలు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఇంటి ప్రసవాలు సురక్షితం కాదని, వాటివల్ల వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. సమీక్షలో డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.రంగారావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, డాక్టర్ మంత్రునాయక్, డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ బి.సురేఖ, సిడిపిఒ బి.అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయ్ కుమార్‌కు టిడిపి కండువా కప్పుతున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు

టిడిపిలోకి కపిలవాయి విజయ్‌కుమార్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర గోల్డ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపిలవాయి విజయ్ కుమార్ శనివారం టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో నరసరావుపేట పార్లమెంట్, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. క్రోసూరు ప్రజాగళం సభలో విజయ్ కుమార్‌కు టిడిపి కండువా కప్పి పార్టీలోకి చంద్రబాబు ఆహ్వానించారు. కపిలవాయి విజయ్ కుమార్‌తో పాటు ప్రముఖ న్యాయవాది చిన్నపరెడ్డి తదితరులు టిడిపిలో చేరారు. శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ గెలుపు కోసం చేస్తామన్నారు. విజయ్‌కుమార్ ఇటీవల వరకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో సన్నిహితంగా మెలిగారు.



12 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలం నాగులవరం పంచాయతీ పరిధిలోని 12 మంది వాలంటీర్‌లు శనివారం రాజీనామా పత్రాలను ఎంపిడిఒ సరోజినీదేవికి అందజేశారు. తాను స్వచ్ఛందంగా పనిచేస్తుంటే టిడిపి నాయకులు తమపై ఆరోపణ చేయడం అన్యాయమన్నారు. అందుకనే తాము రాజీనామా చేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాచర్ల, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని చెప్పారు.

అన్నవరప్పాడు వద్ద చెక్‌పోస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర సరి హద్దులతో పాటు జిల్లా సరిహద్దుల వద్ద పటిష్టమైన భద్రత చర్యల్లో భాగంగా అద్దంకి నార్కెట్ పల్లి జాతీయ రహదారి మార్గంలో రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు వద్ద శనివారం చెక్‌పోస్టు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ శనివారం తెలిపారు. జిల్లాలోకి అక్రమ మద్యం, పరిమితికి మించి నగదు రవాణా కార్యకలాపాలు జరుగకుండా నివారించేలా అప్రమత్తంగా ఉండాలని, సిబ్బందికి సూచించారు. ఏవైనా వాహనాలు లేదా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.

మిమ్మల్ని మీరు నమ్మితే విజయం మీదే..

ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు చదువుతో ఆట పాటలతో పాటు తమలో శక్తియుక్తులను నమ్మాలని, వాటిని అంచనా వేసుకుని శక్తి సామర్థ్యాలను మెరుగు పరచుకోవాలని మనోవిజ్ఞాన ప్రేరేపణ నిపుణులు సంద్ర సుధీర్ కుమార్ సూచించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులోని ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్‌లో స్కూల్ చైర్మన్ పి.వెంకట్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సుధీర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు ఆటల పట్ల మనసులో ఉన్న అడ్డంకులను అధిగమించాలని, మీలో గొప్పది ఏదో ఉందని తెలుసుకోవాలని ఆత్మవిశ్వాసం, కృషి ఎల్లప్పుడూ విజయాన్ని అందిస్తాయని చెప్పారు. విద్యార్థులు తమని తాము నమ్మకపోతే చదువు ఆటపాటల్లో వెనుక పడతారని, జీవితంలో స్థిరపడలేరని అన్నారు. పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను వివరించారు. స్కూల్ చైర్మన్ పి.వెంకట్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో గడపడం చదువుతో పాటు ప్రతిరోజూ స్కూల్‌లో తోటి స్నేహితుల గురించి అడిగి తెలుసుకోవడం అవసరమన్నారు. మార్కుల కోసం ర్యాంకుల కోసం కాకుండా ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని విద్యార్థులకు సూచించారు. టివి, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళిబాబు అమెరికా నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ మద్రాసు, బెంగళూరు, హైదరాబాద్ లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండానే పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన నాణ్యత ప్రమాణాలతో ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డివి శేషసాయి, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ యస్.కె.జిలానీ మాలిక్, వైస్‌ప్రిన్సిపాల్ యెండ్లూరి చంద్రబాబు, ఏఓ విశ్వనాథ్, వేల్పుల సత్యనారాయణ, సాయిబాబా, సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సంద్ర సుధీర్

మాజీ సైనికుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్

ప్రజాశక్తి - మంగళగిరి

దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేసి, అన్ని విధాల ఆదుకుంటామని నారా లోకేష్ అన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులతో శనివారం ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... యువగళం పాదయాత్రలో మాజీ సైనిక ఉద్యోగులు పడుతున్న కష్టాలు స్వయంగా గమనించానన్నారు.తాను ఢిల్లీకి వెళ్లినప్పుడు సెక్యూరిటీ విభాగంలో మన రాష్ట్రానికి చెందిన వారే ఎక్కువగా ఉన్నారని, మంగళగిరి అభివృద్ధిలో ఎక్స్ సర్వీస్ మెన్ కీలక బాధ్యతలు వహించాలని లోకేష్ కోరారు.

లోకేష్ దృష్టికి మాజీ సైనికుల సమస్యలు

మాజీ సైనిక ఉద్యోగులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. మాజీ సైనిక కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని కోరారు.



మాజీ సైనిక ఉద్యోగులకు హక్కుగా ఇవ్వాల్సిన 175 గజాల ఇంటి స్థలం కేటాయింపు అమలుకావడం లేదన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సైనిక కాలనీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళగిరిలో మాజీ సైనిక ఉద్యోగులకు కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సైనికులకు ఇచ్చే భూమి విషయంలో మూడేళ్ల నిబంధన సడలించాలని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. చనిపోయిన మాజీ సైనికుల కుటుంబానికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

వ్యాపారులకు అండగా ఉంటాం

జగన్ పాలనలో పన్నుల భారంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెంచిన పన్నులను తగ్గిస్తామని లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి మండల పరిషత్ కాంప్లెక్స్ లీజు దారులు లోకేష్ ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. కాంప్లెక్స్ లో 40 ఏళ్లుగా దుకాణాలు నిర్వహిస్తున్నామని, తమ లీజును కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. 58 షాపుల్లో 24 షాపులు మాత్రమే కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయన్నారు. తమపై పన్నుల భారం తగ్గించాలని కోరారు. కాంప్లెక్స్ లీజుదారులు భయపడాల్సిన పనిలేదని, వారికి అన్ని విధాల అండగా ఉంటామని లోకేష్ హామీ ఇచ్చారు.

11 మంది వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండలంలోని కొప్పర్రు గ్రామానికి చెందిన 11 మంది గ్రామ వాలంటీర్లు శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో సునీత శర్మకు అందజేశారు. కొప్పర్రులో మొత్తం 21 మంది గ్రామ వాలంటీర్లు ఉండగా 11 మంది రాజీనామా చేశారు.

ఘనంగా మనోహర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి కూటమి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ 60వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక జెయంజె కళాశాల స్వదార్ హోమ్ లో నిత్యవసరాలను పంపిణీ చేశారు. నాదెండ్ల మనోహర్ కుమారుడు మితుల్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వదార్ హోమ్ లోని బాలికలకు, అనాధలకు నిత్యావసరాలతో పాటు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాదెండ్ల మితూల్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొల్లూరు శ్రీధర్ అండ్ ఫ్రెండ్స్, కొత్తపల్లి కష్ణ తేజ, కొసరాజు సన్నీ, పాలడుగు ప్రణీత్, తెనాలి నియోజవర్గ తెలుగు విద్యార్థి అధ్యక్షుడు అయినంపూడి జితేష్ పాల్గున్నారు.

సిపిఐకి మండల కార్యదర్శి రాజీనామ

ప్రజాశక్తి - వినుకొండ

సిపిఐ వినుకొండ మండలం కార్యదర్శి, ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు బూదాల సాగర్‌బాబు తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. శ్రేణుల, కార్యకర్తల అభిప్రాయం మేరకు పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్యమంలో సహకరించిన ప్రజాసంఘాల కార్యకర్తలకి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ నాయకత్వం రాజీనామాను ఆమోదించవలసిందిగా సాగర్‌బాబు కోరారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.105/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.DAVULURI BANARAS DAS AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4:
MR.DAKKUMADUGULA BALAIAH, S/O.D.VENKAIAH, W/AS. JR.ASST., O/O.A.D.OF ARGICULTURE (R), KRUSURE (P&M), ON DEPUTATION AT O/O.A.D. OF AGRICULTURE (R), VINUKONDA (P&M), PRESENT PALNADU DIST. R/O.D.NO.11-13-37, CHECK POST BAZAR, RAMIREDDY PET, NARASARAOPET. PRESENT PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 3 others for recovery of Rs.69,582/- (Rupees SIXTY NINE THOUSAND FIVE HUNDRED AND EIGHTY TWO ONLY) and the same is posted to 27-04-2024 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

IN THE COURT OF THE 1ST ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: TENALI
E.P. No. 73/2020 IN O.S. No. 370/2019

Between:
Sonti Sankara Rao ... D.Hr.
And
Yenumula Veeraiah ... J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నంబరు ఇ.పి. బాపతు డి.హెచ్.ఆర్. బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువన పేర్కొనబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది.26-04-2024వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఆవరణ నందు బహిరంగ వేలము చేయబడును. ఆసక్తి గలవారు వేలము నందు పాల్గొనవచ్చును. వేలము షరతులు, వేలము సమయము నందు తెలియపరచబడును.

వేలము చేయు ఆస్తి వివరము

Guntur District – Duggirala Sub District – Perakalapudi village– D.No. 161/7A – Ac.2-75 cents out of which an extent Ac.0-65 cents of wet land bounded by:
East : Circar's property
South : Vuyyuru Satish Babu's property
West : Nallagorla Srinivasa Rao and others property
North : Danaboina Sarveswara Rao's property
Within these boundaries an extent of Ac.0-65 cents of wet land.

D.Hr. Value ... Rs.1,50,000/-
Ameena Value ... Rs.13,00000/-
Further hearing Date ... 03-05-2024

Tenali,
Dt.06-04-2024.

దిండు శ్రీనివాస్, B.Com, B.L.,
డి.హెచ్.ఆర్.తరుపున న్యాయవాది,
తెనాలి,
సెల్ నెం.9849229704.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.41/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
M/S.GAYATHRI MANIKANTA RICE MILL REP BY ITS PROP.MRS.J.SUJATHA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO. 4
MR.KASANA SRINIVASA REDDY, S/O.K.KOTI REDDY, OCC: PROP. M/S.SRI VENKATESWARA RICE TRADERS, MAIN ROAD, JANGAMAHESWARAPURAM, GURAZALA (P), PALNADU DIST. R/O.D.NO.15-255, BACKSIDE OF REDDY HOSPITAL, KAREMPUDI ROAD, GURAZALA (P&M), PALNADU DIST.

OPPONENT NO.5
MR.BATTULA SRINIVASA RAO, S/O.B.VEERA RAGHAVULU, W/AS. INSPECTOR OF POLICE, II TOWN POLICE STATION, EMP.NO.0612013, NEAR RTC BUSSTAND, TENALI. GUNTUR DIST. R/O.FLAT NO.402, RATNESH GRAND APARTMENTS, RAJENDRA NAGAR, 2ND LAE, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 and 5 of you and 3 others for recovery of Rs.6,02,470/- (Rupees SIX LAKHS TWO THOUSAND FOUR HUNDRED AND SEVENTY ONLY) and the same is posted to 27-04-2024 for the appearance of you i.e., Opponent Nos.4 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

కోర్టునోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి తెనాలి వారి కోర్టులో
ఓ.యస్ 406/2023

బిట్వీన్:
జాస్తి ధాత్రేశ్వరరావు ....వాది
ఎదిరి
త్రిపురనేని వెంకటేశ్వరరావు వగైరాలు ...ప్రతివాద్లుటు

డి8: జాస్తి జ్ఞానాంజనేయులు, తండ్రి పరిక్షితురావు, కూచిపూడి పోస్టు, అమర్తలూరు మండలం.
డి9: జాస్తి వంశీ కృష్ణ, తండ్రి పరిక్షితురావు, కూచిపూడి పోస్టు, అమర్తలూరు మండలం.

పై నంబరు దావాలో డి8, డి9 లయిన మీకు కోర్టు ద్వారా పోస్టల్ ద్వారా ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక Aviod చేయుచున్న కారణమున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా ది.18-04-2024వ తేదికి వాయిదా ఉన్నది. సదరు తేది ఉదయం 10-30 గం॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా:18-04-2024

Tenali. ఇట్లు
Shaik Firoz Basha,
Peta Prathyusha,
Advocates for Plaintiff,
Tenali. Cell :9293052501

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టులో
O.S No: 599/2022

బిట్వీన్:
మహమ్మద్ అయూబ్ ....వాది
మరియు
ఆకుల మాధవి W/o యల్లమంద, డోర్ నెం.16-30-35/ఎ. యాదవుల బజార్, పాత గుంటూరు ...ప్రతివాది

పై నెంబరు దావాను వాది ప్రతివాది వ్రాసిన ఎగ్రిమెంట్ తేది.16-12-2019 రిజిష్టరు చేయమని కోరగా ప్రతివాది రిజిష్టరు చేయుటకు నిరాకరించినందున వాది పై కోర్టునందు ప్రతివాదిని రిజిష్టరు చేయమని కోరుతూ దావాను దాఖలుచేయగా ప్రతివాది శ్రీ కోర్టువారు పంపిన నోటీసు తీసుకొనక కాలయాపన చేయుచున్నారనియు కావున మీరు 15-4-2024వ తేదీన స్వయముగా గాని లేదా మీ వకీలు ద్వారా హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఉన్నయెడల తెలపవలయును. లేనిచో పరోక్షముగా తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా ది.15-04-2024

ఇట్లు.
కందేపు కృష్ణమూర్తి,
వి. సాంబశివరావు,
న్యాయవాదులు,
శ్రీకాంప్లెక్స్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్యసముఖము నందు
I.A.No.100/2020 in O.S. No.03/2020 and O.S.No.03/2020

బిట్వీన్ :
గుజ్జర్లపుడి సదాశివరావు,
rep., by G.P.A దొప్పలపూడి వెంకట రత్నం....వాది
Vs
గుజ్జర్లపుడి శేషగిరమ్మ & వగైరాలు ..... ప్రతివాదులు

D2 : గుజ్జర్లపుడి నాగేశ్వరరావు S/o. శేషగిరిరావు, అమరావతి పోస్టు & మండల్, గుంటూరు జిల్లా.
D4 : R4: గుజ్జర్లపుడి లక్ష్మణ రావు S/o. నాగేశ్వరరావు, డోర్,నెం.1-91/బి, నేలపాడు గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
D5 : R5 : గుజ్జర్లపుడి మాధవరావు S/o సుబ్బయ్య, నేలపాడు గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా,
D6 : R6 : పోలు కోటేశ్వరరావు S/oసాంబశివరావు, దొండపాడు గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాను వాది మీపై శ్రీ కోర్టు వారి యందు దావా షెడ్యూల్ దాఖలా ఆస్తిని గురించి డిక్లరేషన్ కొరకు దాఖలు చేసి, I.A.No.100/2020 రు పిటిషన్ లో మీపై యింజక్షన్ కోరి యుండి కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఎన్నిసార్లు సమన్లు మరియు నోటిస్‌లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయిచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు పై కోర్టువారి ఎదుట ది.23-04-2024 తేదిన ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హజరు అయి దావాలోను మరియు I.A.No.100/2020 రు యింజక్షన్ పిటిషన్ లో మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది అని, లేని యెడల మీ పై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును. కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియ చేయడం అయినది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 23-4-2024

ఇట్లు
లంకా శివరామ్ ప్రసాద్,
పిటిషనర్ తరుపు న్యాయవాది. మంగళగిరి
గుంటూరు జిల్లా. సెల్ :9848269818.

మహారాజశ్రీ మంగళగిరి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి దివ్యసముఖము నందు
I.A.No. 298/2022 and I.A. No. 299/2022 in I.P.No.26/2021

బిట్వీన్:-
మల్లాది శ్రీనివాసరావు (died) & వగైరాలు. ...... పిటిషనర్
Vs
శింగు బ్రహ్మేశ్వరరావు & వగైరాలు ....రెస్పాడెంట్లు

To
R2 : వంకాయలపాటి రాంబాబు S/o. వెంకటేశ్వరరావు.
R3 : వంకాయలపాటి లక్ష్మి, W/o. రాంబాబు, డోర్ నెం.2-185/1, ఇక్కుర్రు గ్రామం, నరసరావుపేట మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు I.P దాఖలా పిటిషనర్ చనిపోయనందున అతని స్థానే 2 to 4 పిటిషనర్లును చేర్చవలసిందిగా పై నెంబర్ I.A.No.298/2022, I.A.No. 299/2022 పిటిషన్లు దాఖలు చేసి సదరు పిటీషన్లపై మీకు కోర్టువారి నుండి ఎన్ని పర్యాయములు నోటిసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయిచున్నందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ది.12-04-2024 తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని హజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపై ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని తీర్మానింపబడును అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ చేయడం అయినది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా : 12.04.2024.

ఇట్లు
లంకా శివరామ్ ప్రసాద్,
పిటిషనర్ తరుపు న్యాయవాది. మంగళగిరి
గుంటూరు జిల్లా. ఆంధ్రప్రదేశ్.
సెల్ : 9848269818.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.128/2022

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.M.VEERASAIDULU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.8:
MRS.UPPALA SIVA KUMARI, W/O.LATE.U.GOPALA RAO, R/O.F.NO.201, VIJAYAVIHAR APARTMENTS, ASHOKA GARDENS, JANAPADU ROAD, PIDUGURALLA.

Please take notice that the above dispute is filed against Opponent No.8 of you and 7 others for recovery of Rs.30,39,735/- (Rupees THIRTY LAKHS THIRTY NINE THOUSAND SEVEN HUNDRED AND THIRTY FIVE ONLY) and the same is posted to 27-04-2024 for the appearance of you i.e., Opponent No.8 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)

G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, GUNTUR
E.P. No. 117 / 2021 in O.S. No. 40 / 2021

Between:
Ande Rajesh ...DHR
And
Gandikota Mallikarjuna Rao ...JDR

పైనెంబరు ఇ.పి.లో ఇస్తిహారు జారీకాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలూక ఆస్తిని వేలంవేయుటకు శ్రీకోర్టువారు **ది.22-04-2024**వ తేదికి వాయిదావేసినారు. కావున వేలంపాటలో పాల్గొనదలచినవారు వాయిదారోజున **ఉ॥గం॥10-30ని॥** లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. కోర్టువారి షరతులకు లోబడి పాటజరుగును.

Schedule:Guntur Dt., & Sub Dt. Gorantla Gram Panchayath, Block No.2, Gorantla Grama D.No.445-Ac. 1.63 cents, Flat No.9 out of 15 Plot lands is bounded by:**EAST:** 20 feet Wide Road-64.3ft., **SOUTH:** Polisettty Sivaiah Site-62.9ft., **WEST:** Talla Pedda Sambaiah Site-52.6ft, **NORTH:** Thota Adaiah Site-64-4ft. Within these boundaries an extent of 412Sq.Yds. ie 340.43Sq.Mts.of Vacant Land.

మార్కెట్ విలువ రూ. 32,96,000/-
డి.హెచ్.ఆర్ విలువ రూ.20,00,000/-
అమీనా విలువ రూ.35,00,000/-
వేలం వాయిదా ది.22-04-2024
ఫర్ధర్ హియిరింగ్ ది.29-04-2024
నోట్: ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు

కె.ఎ. విల్సన్,
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది, గుంటూరు. సెల్: 9440752001

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

I.A.No.450/2022 in O.S.No.53/2022

బిట్వీన్:
దాసరి లక్ష్మీ అన్నపూర్ణ ...పిటీషనరు/వాది
మరియు
మురికిపూడి హేమాంజనేయ శివకృష్ణ, తండ్రి .లేటు వెంకటేశ్వరరావు, డోర్ నెం.22-3-62, 1వ అంతస్తు, తుకారం రైస్ మిల్ దగ్గర, షరాఫ్ బజార్, పొన్నూరు, గుంటూరు జిల్లా. ....రెస్పాండెంటు/ప్రతివాది.

పై నంబరుగల దావా మార్టుగేజ్ బాకీ నిమిత్తం దావా వాది దాఖలు చేయగా, సదరు దావాలో పిటిషనరు/వాది పిటీషను దాఖలు చేయగా సదరు ఐ.ఎ. నెం.450/2022 అయివున్నది. సదరు ఐ.ఎ.నెం.450/2022లో శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారము కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. మరియు సదరు రెస్పాండెంటు/ ప్రతివాదిపై సబ్ స్టిట్యూట్ సర్వీసెస్/పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియ చేయమని ది.24.04.2024న వాయిదా వేసియున్నారు. ది.24-4-2024న మీరు ఉదయం 10.30 గం.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగాకాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో శ్రీకోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడును.

//శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో//

వాయిదా తేది:24-04-2024
పొన్నూరు,
తేది.06.04.2024.

మద్ది మల్లిఖార్జున రావు,
పిటీషనరు/వాది తరపు న్యాయవాది,
తెనాలి, గుంటూరు జిల్లా,
సెల్:9849409141.

వాలంటీర్ల రాజీనామా తిరస్కరణ

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని 11 గ్రామాలకు చెందిన వాలంటీర్లు ఇచ్చిన రాజీనామా లేఖను తిరస్కరిస్తున్నట్లు ఎంపీడీవో పి.శంకర్రావు శనివారం తెలిపారు. 269 మంది సమర్పించిన రాజీనామాలకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఆమోదించలేదన్నారు. ప్రతి వాలంటీర్ ప్రభుత్వం నుండి తీసుకున్న సెల్‌ఫోన్, సిమ్, డివైస్‌లను సమర్పించిన తరువాతనే రాజీనామాలను ఆమోదిస్తామని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆర్టీసీ ఉద్యోగి సస్పెండ్

ప్రజాశక్తి - వినుకొండ

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వెంట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కారణంగా ఆర్టీసీ ఉద్యోగి ఆర్.శ్రీనును ఉన్నతాధికారుల ఆదేశాలతో సస్పెండ్ చేసినట్లు డిపో మేనేజర్ కోటేశ్వరరావు నాయక్ శనివారం తెలిపారు. బ్రహ్మనాయుడు వెంట ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ఫొటోల ఆధారంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా నాయుడు

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కె.ఎస్.ఎన్.వి నాయుడు ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో తన ప్రత్యర్థి అయిన గంధం హరిప్రసాద్‌పై నాయుడు 20 ఓట్ల మెజారిటీ సాధించారు. సెక్రెటరీగా పఠాన్ గౌస్ మొద్దీన్‌ఖాన్ తన ప్రత్యర్థి శ్రీను నాయక్ పై 35 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందగా, వైస్ ప్రెసిడెంట్‌గా గాలి నాగరాజు తన ప్రత్యర్థి తలారి ఆంజనేయులుపై 20 ఓట్లతో, జాయింట్ సెక్రెటరీగా ఎలవర్తి శ్రీనివాసరావు తన ప్రత్యర్థి శేఖర్‌బాబుపై 16 ఓట్లతో, ట్రెజరర్‌గా చీమకుర్తి బ్రహ్మం తన ప్రత్యర్థి చిరంజీవిపై 16 ఓట్లతో విజయం సాధించారు. ఎన్నికల అధికారిగా మారేళ్ల సీతా రామాంజనేయులు వ్యవహరించారు. వినుకొండ బార్ అసోసియేషన్‌లో మొత్తం 101 మంది సభ్యులుండగా 95 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గెలిచిన వారికి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షులు కె.ఎస్.ఎన్.వి నాయుడు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం పని చేస్తామన్నారు.

వైసిపి వాణిజ్య విభాగానికి రాజీనామా

ప్రజాశక్తి - దాచేపల్లి

వైసిపి వాణిజ్య విభాగం జోనల్ అధ్యక్షత పదవికి రాజీనామా చేస్తున్నట్లు మాసిట్టి వెంకటేశ్వర్లు (మహాశక్తి బుజ్జి) ప్రకటించారు. ఈ మేరకు



దాచేపల్లిలోని తన నివాసంలో శనివారం విలేకర్లతో మాట్లాడారు. పదవితోపాటు వైపిపి సభ్యత్వానికీ రాజీనామా చేస్తున్నానన్నారు. పల్నాడులో జరిగే ప్రజాగళం సభలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయనవెంట బి.చెన్నయ్య, వెంకటేశ్వర్లు, ఎం.పుల్లారావు, నాగేంద్రబాబు, వీరస్వామి ఉన్నారు.

పల్నాట.. చుక్క నీటికి కటకట..

- అడుగంటిన బోర్లు.. ఎండిపోయిన చెరువులు.. పని చేయని పంపులు..
- 16 మీటర్లకు పడిపోయిన భూగర్భ జలాలు - చెంతనే కృష్ణా నది ఉన్నా తీరని దాహం



మాచర్ల మండలంలో మోటారు నుంచి పొగలు రావటంతో తనిఖీ చేస్తున్న మహిళ. దూరంనుంచి నీటినీ తెచ్చెకుంటున్న రేగులవరంతండా వాసి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పల్నాడు ప్రాంతం తాగునీటి సమస్యలతో విలవిల్లాడుతోంది. గతేడాదికి మించి ఈ ఏడాది భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. చెరువులు, కుంటలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. గురజాల నియోజకవర్గంలోని సూమారుగా పదికిపైగా గ్రామాల్లో తాగునీటి ఎద్దడితో ప్రజల గొంతెండుతోంది. చెంతనే కృష్ణా నది ఉన్నా దాహం తీరడం లేదు. ప్రతి ఇంటికీ తాగునీటి సరఫరా ఏళ్ల తరబడి ఎన్నికల హామీలకే పరిమితమవుతోంది.

పల్నాడు జిల్లాలో ప్రతి వేసవిలో భూగర్భ జలాలు సుమారుగా 9 మీటర్ల వరకు అడుగుంటిపోయేవి. కాని ఈ ఏడాది సుమారుగా 16మీటర్ల వరకు భూగర్భ జలాలు అడుగంటి పోయాయని అధికారులు చెబుతున్నారు. వర్షాల్లేకపోవడం, నదులు, చెరువుల్లో నీరు లేకపోవడంతో ఈ సమస్య మరింతగా పెరిగే అవకాశం ఉంది. గురజాల నియోజకవర్గంలో ఉన్న 76 గ్రామాల్లో సుమారుగా 15 గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పవర్ బోర్ల సైతం అడుగంటాయి. కొన్ని ప్రాంతాల్లో మహిళలు నీళ్ళు లేకపోవడంతో కాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు.

నియోజకవర్గంలో ఎక్కువుగా గుత్తికొండ, చెన్నాయిపాలెం, పిలుట్ల, కేశానుపల్లి, గామాలపాడు, తకెళ్ళపాడు, శ్రీనివాసపురం, తంగెడ, దైద, తేలుకుట్ల, సమాధానంపేట తదితర గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి. దాచేపల్లిలో సమస్య మరింత ఎక్కువుగా ఉందని, బోర్లు అడుగుంటాయని స్థానికులు వాపోతున్నారు. గత నెల5వ తేదీన నాగార్జున సాగర్ నుండి తాగునీటి కోసం నీటిని విడుదల చేసినా అనుకునంత మేర నీరు రాకపోవడంతో చెరువులు నిండలేదని జనం చెబుతున్నారు. గురజాల నియోజకవర్గంలో ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన 800 పవర్ బోర్లు ఉండగా అందులో 100కి పైగా భూగర్భ జలాలు అడుగుంటిపోవడంతో నిరుపయోగంగా మారాయి. 948 చేతి పంపులు ఉండగా అందులో 565 మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని. మిగిలిన 383 చేతి పంపులు పాడయ్యాయి. సమస్య తీవ్రంగా ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా కొంత వరకు సరఫరా చేస్తున్నారు. 2019 ఎన్నికల హామీలలో భాగంగా బుగ్గవాగు రిజర్వాయర్ నుండి గ్రావిటి ద్వారా పల్నాడు జిల్లాలో 6 నియోజకవర్గాలకు కృష్ణానది నీటిని సరఫరా చేసేందుకు వాటర్‌గ్రిడ్ ఏర్పాటుకు సన్నాహాలు చేసినా పనులు మొదలు కాలేదు. వాటర్ గ్రిడ్ పూర్తయితే నీటి సమస్య పూర్తిగా తీరుతుందని అధికారులు అంటున్నారు.

రైతుల బోర్లు అద్దెకు తీసుకుంటాం

ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ వెంకట్రావు



వేసవిలో నీటిని పొదుపుగా వాడుకుంటూ వృధాను అరికట్టాలి. నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాల్లో సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. సోమవారం నుండి సాగర్ నీటిని తాగునీటి కోసం విడుదలవుతాయి. నియోజకవర్గంలోని అన్ని చెరువులను పూర్తి స్థాయిలో నింపుతాం. దీని వల్ల గ్రామాల్లో భూగర్భ జలాల మట్టమూ పెరుగుతుంది. పొలాలు ఖాళీగా ఉన్న దృష్ట్యా అందులో ఉన్న బోర్లును అద్దె ప్రాతిపదికన యజమానులు దగ్గర నుండి తీసుకోని వాటి ద్వారా కూడా నీరు సరఫరా చేస్తాం అందుకుగాను బోరు యజమానికి నెలకు రూ.9850 ప్రభుత్వం చెల్లిస్తుంది.

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

మాచర్ల మండలంలోని పలుగ్రామాల్లో నీటి ఎద్దడి తీవ్రమవుతోంది. ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉండే కాలనీలు, గ్రామాలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నాయి. ప్రభుత్వం వేసిన బోర్లు అరకొరగా పనిచేస్తుండగా, మరికొన్ని చోట్ల వాడుకోవాటానికి ఉప్పునీరు ఉందికానీ, తాగునీరు లేదు. దీంతో కొందరు కలిసి అధికంగా డబ్బు వెచ్చించి సొంతంగా బోర్లు వేయించకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీరు పడాలంటే 500 నుంచి 1000 అడుగులు లోతులో బోర్లు వేయాల్సి వస్తోంది.

మండలంలోని కొత్తపల్లి ఎస్సీ కాలనీలో వాడుకోవటానికి ఉప్పునీరు సరఫరా అవుతున్నాయి. వీరు తాగునీరు కోసం దూరం నుంచి తెచ్చుకోవాలి లేదా 20 లీటర్ల నీరు రూ.20కు కొనాలి. చెరువులో ఒక బోరు వేసి, తాగునీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. ద్వారకాపురిలో ఎండలు ముదిరితే బోర్లు ఎండిపోయే అవకాశం ఉంది. రేగులవరం తండాలో 300 ఇళ్లకు రెండు ప్రభుత్వ బోర్లుండగా, ఒకబోరు పనిచేయటం లేదు. రెండవ బోరు నుండి వస్తున్న నీరూ అరకొరే. గ్రామంలోని కొందరు 10 ఇళ్లకు కలిపి ఒక బోరును సొంతగా ఏర్పాటు చేసుకున్నారు. అలా మూడు బోర్లు సొంతబోర్లు వేసుకున్నారు. ఒక్కో బోరుకు రూ.2 లక్షలు ఖర్చయినట్లు స్థానికులు చెబుతున్నారు. తమ గ్రామానికి తాగునీటి సమస్య తీర్చాలని గ్రామస్థులు వాంకడావత్ గబ్బర్‌సింగ్, హాంజీ, వడితే అంబాలి, రమావత్ సంకూ, బిక్కి, బుజ్జిలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లచ్చంబావి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నీటి సమస్య ఉంది. పొలాల్లోని 100 బోర్లలో 10 మాత్రమే పని చేస్తున్నాయి. పశువులు కూడా నీరు దొరక్క అవస్థ పడుతున్నామని లోడంగి లింగయ్య, నర్సమ్మలు తెలిపారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమ తాగునీటి అవసరాలు తీర్చాలని, ట్యాంకర్ల ద్వారా అయినా సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పశువులకు కూడా నీరులేదని వాపోతున్న మాచర్ల మండలం లచ్చంబావి గ్రామానికి చెందిన లింగయ్య

పాముకాటుతో రైతు సంఘం మండల అధ్యక్షులు బగ్గి వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పాము కాటుకు గురై పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండల రైతు సంఘం అధ్యక్షులు బగ్గి వెంకటేశ్వర్లు (65) శనివారం మృతి చెందారు. మండలంలోని కందులువారిపాలేనికి చెందిన వెంకటేశ్వర్లు వేసవి నేపథ్యంలో తన ఇంటిపై వేసుకోవడానికి జమ్ముకోసమని ఊరికి సమీపంలోని ముడులకు మరొకర్ని తోడు తీసుకుని వెళ్లారు. జమ్ము కోస్తుండగా ఏదో కుట్టినట్లు అనిపించడంతో చూడగా పాము కనిపించింది. దీంతో వెంకటేశ్వర్లు పక్కనున్న వ్యక్తి వెంటనే కుటుంబీకులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. వారొచ్చి వెంకటేశ్వర్లును హుటాహుటిన సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వెంకటేశ్వర్లుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలు ఆదివారం ఉదయం కందులవారిపాలెంలో నిర్వహి స్తామని, అనంతరం సంతాప సభ ఉంటుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి తెలిపారు.

వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని లక్ష్మీశ్వరరెడ్డితోపాటు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జె.భగత్, సిపిఎం కందులవారిపాలెం శాఖ కార్యదర్శి సి హెచ్.లక్ష్మినారాయణ, నాయకులు ఎం.నరసింహారావు, వి.తులసీరామ్, ఆర్.పూర్ణచంద్రరావు, డి.మేరమ్మ, డి.నాగేశ్వరరావు అనూష, సుజాత, వీరబ్రహ్మం, తాతారావు, వెంకట్ నారాయణ, వెంకయ్య, సత్యవతి తదితరులు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. భౌతికకాయంపై సిపిఎం జెండాను కప్పారు. ఈ సందర్భంగా ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, పి.మహేష్ మాట్లాడుతూ సిద్ధాంతం కోసం ఎంతో అంకితభావంతో వెంకటేశ్వర్లు పని చేశారని, నీతి, నిజాయితీలతో వ్యవహరించడంతోపాటు కష్ట సమయాల్లోనూ పార్టీ కోసం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. చదువుకున్నది తక్కువే అయినా రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై పని చేయడంతో ప్రత్యేకత చూపేవారన్నారు. ప్రజలతో మమేకం కావడం, పార్టీ నిర్మాణంలో కీలకంగా పనిచేసిన ఆయనకు ప్రత్యేక స్థానముందని కొనియాడారు.



నివాళులర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం, ఇతర సంఘాల నాయకులు

మూడు ప్రభుత్వాలు మారినా పూర్తికాని చేపల మార్కెట్ భవనం

- ప్రజాధనం...దుర్వినియోగం
- అసంపూర్తిగా ఉన్న భవనంలో మందుబాబులు హల్‌చల్
- సెల్లార్‌లో వ్యర్థాల మేట.. తీవ్ర దుర్గంధం


అసంపూర్తిగా నిలిచిపోయిన చేపల మార్కెట్ భవనం

మూడు ప్రభుత్వాలు మారినా ఆ భవనం పూర్తి కాలేదు. రూ.10కోట్ల ప్రజాధనంతో నిర్మాణానికి ప్రతిపాదించి, ప్రారంభించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనం వెక్కిరింపుగా దర్శనమిస్తోంది. మందు బాబులకు ఆవాసంగా మారింది. అసాంఘిక కార్యాకలాపాలకూ అడ్డానే. పురపాలక సంఘ కార్యాలయానికి ఆనుకునే ఉన్నా అధికారులుగాని, ప్రజాప్రతినిధులుకాని ఏమాత్రం పట్టించుకోని చేపల మార్కెట్ భవన నిర్మాణం వివరాలిలా ఉన్నాయి.

ప్రజాశక్తి-తెనాలి

ఆంధ్రాప్యారిస్‌గా పేరుగాంచిన తెనాలి అభివృద్ధికి అన్ని పార్టీలు హామీలు గుప్పిస్తాయి. కాని ఆచరణలో మాత్రం శ్రద్ధ కనపరచరు. పట్టణ అభివృద్ధి ప్రణాళికల్లో కొత్త ప్రతిపాదనలు ఎలా ఉన్నా, అసంపూర్తిగా మిగిలిన నిర్మాణాలపై ఏమాత్రం శ్రద్ధ చూపరు. అది కూడా వేలు లక్షలతో ప్రతిపాదించినవి కావు, కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మాణం ప్రారంభించిన భవనాల పరిస్థితి కూడా అంతే. పట్టణంలో చేపలు, మాంసం, కూరగాయలు, కిరాణా వ్యాపారుల సౌలభ్యం కోసం మహాత్మాగాంధీ మున్సిపల్ మార్కెట్‌ను నిర్మించారు. అప్పటి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్(కాంగ్రెస్ పార్టీ) హయాంలో దీని నిర్మాణం జరిగింది. అదే సమయంలో మరో అడుగు ముందుకేసి చేపల విక్రయాల కోసం ప్రత్యేకంగా మరో భవనం నిర్మించాలని తలపెట్టి, రూ.10కోట్ల నిధులను మంజూరు చేశారు. సెల్లార్‌తో పాటు గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్ కోసం భవన నిర్మాణాన్ని ప్రతిపాదించారు. దాదాపు 2014 చివరిలో ప్రతిపాదించటం, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి చెంది, టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన హయాంలో చేపల మార్కెట్ భవన నిర్మాణం నత్తనడకనే సాగింది. ఎట్టకేలకు 2019లో తొలి శ్లాబ్ అంటే సెల్లార్‌కు శ్లాబ్ పడింది. తిరిగి 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్నాబత్తుని శివకుమార్ గెలుపొందారు. మొదట్లో అంటే 2021లో గ్రౌండ్‌ఫ్లోర్‌కు శ్లాబ్ వేశారు. తిరిగి ఇప్పటి వరకూ ఆ భవన నిర్మాణం జోలికి వెళ్ళిందిలేదు. చేసిన పనికి బిల్లులు మంజూరు కాకపోవటంతో నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్టర్ కూడా మౌనం వహించారు. దీనిపై సమాచారం కోరితే మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకోవటం కొసమెరుపు. వరుసగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా రూ.10కోట్ల విలువైన భవనాన్ని మాత్రం పూర్తి చేయలేకపోయారు. ఫలితంగా అసంపూర్తిగా నిలిచిన భవనం యాకులకు, పట్టపగలే మందుబాబులకు ఆవాసంగా మారింది. అసాంఘిక కార్యకలాపాలకూ అడ్డాగా మారిందన్న విమర్శలున్నాయి. సెల్లార్‌లో పరిశీలిస్తే మలమూత్ర విసర్జనలు, ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. ఆ ప్రాంగణం తీవ్రదుర్గంధాన్ని వెదజల్లుతోంది. మున్సిపల్ కార్యాలయం వెనుకనే ఉన్న ఈ భవన నిర్మాణం అధికారులకు, ప్రజాప్రతినిధులకు పట్టలేదు. రూ.10కోట్ల ప్రజాధనంతో ప్రతిపాదించిన భవన నిర్మాణంపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. గణనీయమైన అభివృద్ధి చేశామని చెబుతున్న నాయకులు ఈ పరిస్థితికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నిస్తున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని పూర్తిచేసి, వ్యాపారులకు అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.


మందుబాబుల జోరు

త్వరలో పనులు ప్రారంభం కావచ్చు

ఎల్.దీప్య, మున్సిపల్ ఎఇ, తెనాలి

పది కోట్ల అంచనాతో ప్రారంభించిన భవనానికి 2019లో ఒక స్లాబ్, 2021లో రెండో శ్లాబ్ పూర్తయ్యింది. అయితే దానికి సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. ఈలోగా టెండరు గడువుకూడా ముగిసింది. అయితే తిరిగి ఎక్స్‌టెన్షన్ కోరారు. పిఎంజె ఆఫీసు నుంచి దీనికి అనుమతులు రావాలి. ఇటీవల ఎక్స్‌టెన్షన్‌కు సమయం లభించింది. కాంట్రాక్టర్‌కు కూడా కొంత మేర చెల్లింపులు జరిగాయి. తిరిగి త్వరలోనే పనులు ప్రారంభం కావచ్చు.


సెల్లార్‌లో పేరుకుపోయిన వ్యర్థాలు



రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్‌లు ఎత్తివేసి పేద ప్రజలను మోసం చేయడంతో పాటు రంజాన్ తోఫాలను రద్దు చేసి ముస్లిం మైనార్టీ సోదరులకు కూడా మోసం చేశాడని తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు విమర్శించారు. ఆ పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇబ్రహీం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని మసీదు వద్ద శనివారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై పేద ముస్లింలకు రంజాన్ తోఫా సరుకులను పోతినేని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2014 నుంచి 2019 వరకు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో ముస్లిం సోదరులు ఘనంగా పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రంజాన్ తోఫాకిట్‌ను అందజేశారని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ మంగళగిరి పట్టణ అధ్యక్షులు షేక్ సుభాని, నాయకులు వెలగపాటి విలియం, ఖిద్మత్ టీం షఫీ,షేక్ మాబూ, షేక్ అమీర్, గల్ఫ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

మోడీ కుట్రలను తిప్పికొట్టండి : కృష్ణయ్య

ప్రజాశక్తి-తాడేపల్లి

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు దారాదత్తం చేసేందుకు మోడీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. ఉండవల్లిలోని పంచాయతీ కార్యాలయం సెంటర్లో శనివారం రాత్రి కె.జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రైతుల విస్తృత సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ మోడీ పరిపాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. గిట్టుబాటు ధర కోరిన రైతాంగంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని అన్నారు. చారిత్రాత్మకమైన ఢిల్లీ రైతాంగ పోరాటాన్ని అణచివేసేందుకు మోడీ అనేక కుట్రలు చేశాడని అన్నారు. ఈ పోరాటంలో రైతులు తమ ప్రాణాలను సైతం బలిదానం చేశారని తెలిపారు. రైతుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మోడీకి రైతాంగం తగిన గుణపాఠం నేర్పేందుకు సిద్ధం కావాలని కోరారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా, రాజధానిలో కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్మించకుండా, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీ చట్టాలు అమలు జరపకుండా, విద్యుత్ సంస్కరణ పేరుతో విద్యుత్ భారాలను వేసి, జీఎస్టీ పేరుతో ప్రజల జేబులు ఖాళీ చేస్తూ ఏపీ ప్రజలకు తీరని ద్రోహం చేసిన బిజెపిని, ఆ పార్టీకి మద్దతు తెలుపుతున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ రంగం కుదేలు, పారిశ్రామిక రంగం వెనకడుగు వేయడానికి కారణమైన కేంద్రంలోని బిజెపితో టిడిపి, జనసేన జత కట్టడం దుర్మార్గమని అన్నారు. మూడు రాజధానులు అంటూ ఉన్న రాజధానిని కూడా అభివృద్ధి చేయకుండా, పచ్చి నియంతృత్వ పోకడలతో రాష్ట్ర ప్రజానీకాన్ని ముప్ప తిప్పలు పెడుతున్న వైసీపీకి ఓటు వేసినా రాష్ట్ర అభివృద్ధి ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లదన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. మంగళగిరిలో ఇండియా కూటమి బలపరిచిన సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావును గెలిపించాలని కోరారు. సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రైతాంగ సమస్యలపై సిపిఎం ఎన్నో పోరాటాలు నిర్వహించిందన్నారు. కొండవీటి వాగు ముంపు వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలు చేసిందదన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో 20 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇల్లు వేయించిన ఘనత ఎర్రజెండాకే దక్కుతుందని అన్నారు. మంగళగిరి ప్రాంతంలో ఎర్రజెండా అండతో అనేక సమస్యలు వివిధ రంగాల ప్రజలు పరిష్కరించు కోగలిగారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, నాయకులు ఎస్కె ఎర్రపీరు, సైకం వెంకటనారాయణ, ఎస్.ఇమ్మానియేల్ రాజు, పి.గాంధీ, రైతు నాయకులు వీరాస్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు వి కృష్ణయ్య


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రవీంద్రనాథ్, తదితరులు

'గడప గడపకు' కథాసంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ రచయిత వల్లూరు శివప్రసాద్ కథాసంపుటి 'గడప గడపకు' ఆవిష్కరణ సభ శనివారం జిల్లా డిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజన్ సర్వీసు ఆర్గనైజేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరత్‌చంద్రజ్యోతిశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో శివప్రసాద్ సన్నిహిత మిత్రులు, కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ సర్వీసు ట్యాక్స్ విశ్రాంత అడిషనల్ కమిషనర్ బి.రవీంద్రనాథ్ ఆవిష్కరించారు. పి.వీరారెడ్డికి వల్లూరు శివప్రసాద్ తొలి ప్రతిని అందించారు. గడప గడపకు కథాసంపుటిని ప్రముఖ సాహిత్య విమర్శకులు డాక్టర్ సిహెచ్.సుశీల సమీక్షించారు. కథాసంపుటిలోని కథలు, గుండె గుండెకూ చేరే వ్యంగ్య హాస్య కథలని సుశీల అన్నారు. ఈ సంపుటిలోని పన్నెండు కథలు మధ్యతరగతి జీవన ప్రతిబింబాలన్నారు. సగటు మానవుడి జీవిత సంఘర్షణ, ఆర్థిక ఇబ్బందులు కథల్లో కనిపిస్తాయన్నారు. అరాచకంగా మారిపోతున్న ఈ వ్యవస్థ స్వరూప స్వభావాలను ఈ కథలు చక్కగా ప్రతిబింబించాయని సుశీల అన్నారు. వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ కథల నేపథ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు వల్లూరు తాండవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు వీరిశెట్టి రాజీనామా

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి


రాజీనామా లేఖను విడుదల చేస్తున్న వీరిసెట్టి

జనసేన పార్టీ కోస్తా ఆంధ్ర కో-కన్వీనర్ వీరిశెట్టి సుబ్బారావు తన పదవికి రాజీనామా చేశారు. జన సేనలో పదేళ్లుగా పని చేస్తు న్నానని అయినా ఏటు వంటి గుర్తింపు లేదని శనివారం గుంటూరు మీడియా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. పార్టీలో పని చేసిన వారికి సీట్స్ కేటాయించకుండా టిడిపి, వైసిపి నుంచి వచ్చిన వారికి సీట్లు ఇవ్వడం ,పార్టీ లో సరైన గౌరవం లేకపోవడంతో జనసేన నుంచి తప్పు కుంటున్నట్లు తెలి పారు. పొత్తు ఉన్నా టిడిపి నాయకులు కూడా గౌరవించడం లేదన్నారు. ఇప్పటి వరకు జనసేన, టీడీపీ నాయకుల మధ్య సమన్వయం లేదన్నారు. గుంటూరు టిడిపి ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్ కాపులను లెక్క చేయడం లేదన్నారు. పెమ్మసానికి ఎవరితో ఎలా మాట్లాడాలి అని తెలియదన్నారు.



షేక్ సమీవూన్‌కు రాష్ట్రస్థాయి బహుమతి

ప్రజాశక్తి-తాడేపల్లి : సైన్స్ డే సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆన్లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ వినూత్న పోటీలు-2024లో తాడేపల్లి పట్టణం నులకపేటకు చెందిన మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాల 8వ తరగతి విద్యార్థిని షేక్ సమీవూన్ ద్వితీయ బహుమతి పొందింది. ఈ సందర్భంగా అధికారులు భవిష్యత్తులో విద్యార్థి గొప్ప శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షిస్తూ మేరీ క్యూరి జీవితం చరిత్ర పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. తాడేపల్లి ఎంఇఒ గరిక శాంత కుమారి, డి.నాగేశ్వరరావు సమీవూన్‌కు పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు షేక్ షాహిద్ అలీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ జిలానీ, ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ షజీర్ పాల్గొన్నారు.

ప్రతిరోజూ తాగునీరు సరఫరా చేయాలి

- సాగర్ జలాలతో చెరువులు, స్టోరేజి ట్యాంకును నింపండి
- ప్రతి ఇంటికీ నెలకు రూ.300 అదనపు నీటి భారం
- ప్రధాన కూడళ్లలో చలువ పదిళ్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి
- సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో సత్తెనపల్లి పట్టణంలో క్రమం తప్పకుండా తాగునీరు సరఫరా చేయాలని, సోమవారం విడుదల చేసే వదిలేసాగర్ జలాలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను నింపాలని సిపిఎం సత్తెనపల్లి పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక పుతుంబాక భవన్లో సిపిఎం పట్టణ కార్యదర్శి ధరణికోట విమల విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తుతోందని, తాగునీరు రోజు మార్చి రోజు సరఫరా చేయడంతో ఆ నీరు సరిపోక కొనుక్కొని తాగాల్సి వస్తోందని తెలిపారు. లీటర్ బాటిల్ రూ.20, మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద క్యాన్ రూ.10 చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ ప్రకారంగా నెలకు ఒక్కొక్క ఇంటికి రూ.300 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు క్రమం తప్పకుండా తాగునీరును సరఫరా చేయాలని కోరారు. పట్టణంలో అనేక రకాల పనులతో పట్టణ పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది ప్రజలు సత్తెనపల్లి పట్టణానికి వస్తుంటారని, వారికి సేద తీర్చుకునేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు పి.మహేష్, ఎం.హరిపోతురాజు, జె.రాజకుమార్, ఎ.వీరబ్రహ్మం, కె.జగన్ పాల్గొన్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, తదితరులు


మాట్లాడుతున్న కొమెర దుర్గారావు

'కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసిపి'

ప్రజాశక్తి - మాచర్ల

కాన్పొరేషన్లను నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని బిసిలు ఐకమత్యంతో ఉండి ఓడించాల్సిన సమయం అసన్నమైందని టిడిపి పట్టణ అధ్యక్షులు, బిసి సంఘ ఐక్య వేదిక నాయకులు కొమెర దుర్గారావు అన్నారు. శనివారం ఉదయం స్థానిక టిడిపి కార్యాలయంలో జయహో బిసి కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హజరైన దుర్గారావు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో బిసిలు ముఖ్యంగా యువత ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఆయా బిసి కార్పొరేషన్లు రుణాలు ఇచ్చాయన్నారు. వైసిపి ప్రభుత్వం బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా చైర్మన్లకు నిధులు, విధులు లేకుండా చేశారని విమర్శించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్ ఆన్వర్ మాట్లాడుతూ బిసిలపై దాడులు చేయించి, హత్యలు చేయించిన ఘనత వైసిపిదన్నారు. బిసిలకు వైసిపి హయాంలో ఎంత మంది రుణాలు ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగనే బిసి కార్పొరేషన్లకు సబ్‌ప్లాన్ ద్వారా నిధులు కేటయించి బిసిల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో లాలా క్రిష్ణ, పాపమ్మ, కోమటి వీరు, మంజుల వెంకటేశ్వర్లు, కొమెర శివ, బాధన్‌బాయ్, తిక్క కొండలు, పచ్చిపాల అనురాధ, గంగుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పల్నాడు ప్రజలకు అన్యాయం చేసిన జగన్ : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ


విలేకర్లతో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు, మల్లికార్జునరావు

పల్నాడు ప్రజలకిచ్చిన హామీలను విస్మరించిన జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా అన్యాయం చేశారని కూటమి తరుపున వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి పల్నాడు ప్రాంతానికి ఎన్నో హామీలిచ్చినా తన పాలనలో ఒక్కటీ అమలు చేయలేదన్నారు. టిడిపి హయాంలో గోదావరి - పెన్నా నదుల అనుసంధానానికి రూ.6 వేల కోట్లు కేటాయించి నకరికల్లు వద్ద ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తే వాటిని వైసిపి ప్రభుత్వం ఆపేసిందని, వరికపుడిసెల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, వాటర్ గ్రిడ్, మున్సిపాలిటీల్లో శాశ్వత తాగునీటి పథకానికి టిడిపి ప్రభుత్వం ప్రారంభించిన పనులనూ జగన్ వచ్చాక ఆపేశారని అన్నారు. జగన్‌రెడ్డి అనుచిత నిర్ణయాలతో ఈ ప్రాంత ప్రజలు ఏడాదికి రెండుసార్లు పంటలు పండించుకునే యోగ్యతకు దూరమై, తాగునీటికీ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వినుకొండకు 14 నెలల క్రిత వచ్చిన సిఎం అనేక హామీలు ఇచ్చి మరిచారన్నారు. వంద పడకల ఆసుపత్రికి రూ.15 కోట్లు, ముంగుచింతలపాలెం డీప్‌కట్ నుండి బొల్లాపల్లి చెరువుకు పైప్‌లైన్ నిర్మాణం ద్వారా తాగునీటి పథకానికి రూ.12 కోట్లు, ముస్లిమ్ మైనారిటీ కాలేజీ నిర్మాణానికి మరో రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నానంటూ చెప్పినా మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీల అమలు కోసం స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు చిత్తశుద్ధితో కృషి చేయలేదన్నారు. వినకొండకు రూ.161 కోట్లు నిధులను శాశ్వత తాగునీటి పథకానికి తెస్తే పనులు పూర్తి చేయలేని అసమర్థుడు ఎమ్మెల్యే బ్రహ్మానాయుడు అని దుయ్యబట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రియల్ ఎస్టేట్, భూ దందా చేయడం తప్ప ఈ ఐదేళ్లలో అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి నాటి ప్రభుత్వం ఇచ్చిన రూ.20 కోట్లు ఎమయ్యాయని ప్రశ్నించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రజలు చందాలు వేసుకొని నిర్మిస్తుంటే ఎమ్మెల్యేనే కడుతున్నట్లుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు.



చంద్రబాబును మళ్లీ ఓడించాలి : అంబటి

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రజలకు గతంలో మాయ మాటలు చెప్పి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన చంద్రబాబును ఈ ఎన్నికల్లోనూ ఓడించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన నకరికల్లులోని వైసిపి కార్యాలయం నుండి కండ్లకుంట వరకు శనివారం ద్విచక్ర వాహనంపై పర్యటించారు. అనంతరం శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ నవరత్నాల్లో ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైసిపిని గెలటిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు, మేడం ప్రవీణ్ కుమార్‌రెడ్డి, హుస్సేన్‌బి, బాష పాల్గొన్నారు.



జెడ్‌పి పాఠశాలకు వితరణ

ప్రజాశక్తి - నకరికల్లు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎస్వీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ పాహిం అన్నారు. పాఠశాలకు మిడ్‌వెస్ట్ గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు కుర్చీలను ప్రింటింగ్, జిరాక్స్ మిషన్‌ను శనివారం అందజేశారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి మరింత సాయం చేస్తామని మిడ్‌వెస్ట్ ప్రతినిధులు, కోడె శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఉన్నం రవి చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల పటాన్ మాలిక్, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్‌వలి, గేరా మోహన్‌రావు, వెంకట్రావు, సుందర్రావు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది..

నీటి సరఫరా చర్యల కోసం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీల ఆవేదన

ప్రజాశక్తి - రెంటచింతల


సమావేశంలో ఎంపిపి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు

వివిధ గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, మండుతున్న ఎండలకు తోడు తాగునీటి కొరత తీవ్ర రూపం దాల్చిందని పలువురు సభ్యులు వాపోయారు. మండల కేంద్రమైన రెంటచింతలలోని మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఎంపీపీ సంపూర్ణమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాలు చెందిన ఎంపీటీసీలు తాగునీటి సమస్య గురించి లేవనెత్తారు. పాల్వాయి గేటు గ్రామంలో ప్రభుత్వం వేసిన 20 బోర్లు ఎండిపోయాయన్నారు. గోలి గ్రామంలో 40 రోజులుగా బోర్లు ఎండిపోవడంతో ట్యాంకర్లతో నీళ్లు సరఫరా చేస్తున్నాయని చెప్పారు. నీటి ఎద్దడికి నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు చేపట్టామని, ట్యాంకర్లతో నీళ్లు సప్లై చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఎంపీడీవో శంకర్రావు, పంచాయతీరాజ్ డిఈ పాశం శ్రీనివాస్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.



'ఈశ్వర్' ఇంజినీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన

ప్రజాశక్తి - నరసరావుపేట

కేసానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంఫియాన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్, అవుట్ కం బేస్డ్ ట్రైనింగ్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇన్ఫియాన్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సిఇఒ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో పాల్గొంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పొందడంతోపాటు వాటిల్లో రాణించొచ్చని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ షేక్ కరిమొహిద్దిన్, కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గామాలపాడుకు ట్యాంకర్ ద్వారా నీరు

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలంలోని గామాలపాడుకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయించారు. వేసవి నేపథ్యంలో గ్రామంలో నీటి ఎద్దడి నెలకొందని స్థానిక వైసిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన చొరవ తీసుకుని నీరు ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు.



బస్సుల కోసం ఎండలో పడిగాపులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఆర్టీసీ బస్సులు నెల్లూరు జిల్లా కావలిలో జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'మేము సిద్ధం' సభకు తరలివెళ్లడంతో సత్తెనపల్లిలో బస్సుల్లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సత్తెనపల్లి ఆర్టీసీ డీపో నుండి 30 బస్సులు కావలికి వెళ్లగా పల్నాడు జిల్లాలోని వివిధ డిపోల నుండి సుమారు 200 బస్సులు వెళ్లాయి. అసలే అధిక ఉష్ణోగ్రతలు, ఆపై సమయానికి బస్సుల్లేకపోవడంతో ప్రయాణికులు ఎండలోనే నిరీక్షిస్తూ యాతన పడ్డారు. మరోవైపు ఆదివారం ఆదివారం పొదిలిలో, సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ, గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లలోనూ జగన్మోహన్‌రెడ్డి బస్సుయాత్ర ఉండటంతో అప్పుడూ తమకీ ఇక్కట్లు తప్పవేమోనని ప్రయాణికులు అసహనానికి గురవుతున్నారు.





మాట్లాడుతున్న డిఎస్పీ ఎం.రమేష్‌బాబు

పరిమితికి మించిన లోడుతో ప్రయాణం నేరం

ప్రజాశక్తి-తెనాలి

ఆటోల్లో పరిమితికి మించిన ప్రయాణీకులు, మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణమని డిఎస్పీ ఎం.రమేష్‌బాబు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలన్నారు. వాహనానికి సంబందించిన అన్ని పత్రాలు ఫోర్స్‌లో ఉండాలని, అలాగే మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణీకులు, మితిమీరిన వేగం తగదన్నారు. ప్రయాణీకులను గమ్యం చేర్చటంలో జాగ్రత్తలు వహించాలన్నారు. వేగంకన్నా ప్రాణం మిన్న అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. సదస్సులో ఒన్‌టౌన్ సిఐ దశరథరామారావు, టూటౌన్ సిఐ సుధాకర్, త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు, రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



మొక్కజొన్న చేలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి - దుగ్గిరాల : మొక్కజొన్న రైతుల ఫిర్యాదు మేరకు వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల బృందం శనివారం మండలంలోని వీర్లపాలెం తుమ్మపూడి గ్రామాలలో పర్యటించినది. వీర్లపాలెం గ్రామానికి చెందిన రైతు ఆళ్ళ మోహన్ రెడ్డి తుమ్మపూడి గ్రామానికి చెందిన రైతు షేక్ ఖాదర్బాషాలు మైకో కంపెనీకి చెందిన హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు వేశారు. 25 శాతం మొక్కలకు కండెలు వేయలేదని మరికొన్ని మొక్కలకు చిన్నకండెలు వేశాయని దీనితో దిగుబడి తగ్గిందని ఆళ్ల మోహన్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి పి శిరీషకు ఫిర్యాదు చేశారు. ఆమె పంట పొలాలను పరిశీలించవలసిందిగా శాస్త్రవేత్తల బృందానికి సిఫారసు చేయగా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ శాస్త్రవేత్తల నివేదిక అనుసరించి రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తాము లేని పక్షంలో రైతులు కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సతీష్ కుమార్, పుష్పరాణి, జి రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్‌టిఎంసి పరిధిలో 43 చలివేంద్రాలు

ప్రజాశక్తి-మంగళగిరి



వేసవికాలంలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించినట్లుగా కార్పొరేషన్ కమిషనర్ వి నిర్మలా కుమార్ శనివారం తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో 43 చలివేంద్రాలను ప్రారంభించినట్లుగా తెలిపారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటిని కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లుగా తెలిపారు. నగర ప్రాంతానికి రాకపోకలు నిర్వహించే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు.

రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో

మణిపాల్‌కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి-తాడేపల్లి

వైద్యరంగానికి విశిష్ట సేవలందిస్తున్న మణిపాల్ విజయవాడ మరో కీలక అవార్డును అందుకుందని, రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జన్స్ అసోసియేషన్ ఇటీవల మణిపాల్‌కు రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును గత నెల 7న అందజేసిందని మణిపాల్ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సురేంద్ర జాస్తి, సుధాకర్ కంటిపూడి సారథ్యంలో గత ఎనిమిది నెలల్లో 150 శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఈ అవార్డు లభించిందని చెప్పారు. రోబోటిక్ సర్జరీ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని మణిపాల్ ఆసుపత్రి ఈ శస్త్రచికిత్సలు చేయడానికి అధునాతన శస్త్రచికిత్స పరికరాలతో ముందుకు వచ్చిందని తెలిపారు. పిత్తాశయం, అపెండిక్స్, హెర్నియా, బేరియాట్రిక్, కొలొరెక్టల్, లివర్ సర్జరీ, హిస్టెరెక్టమీ, అండాశయ సిస్ట్, ప్యాంక్రియాస్ సర్జరీలతో సహా 150 రోబోటిక్ సర్జరీలను వంద శాతం విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. డాక్టర్ సురేంద్ర జాస్తి మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి అందించిన సాంకేతికతతో అసమానమైన కచ్చితత్వం, భద్రతతో క్లిష్టమైన విధానాలను నిర్వహించడానికి వీలు కలిగింద న్నారు. రోబోటిక్, ఇన్నోవేటివ్ సర్జరీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా గుర్తింపు పొందడం, అత్యున్నత ప్రమాణాల సంరక్షణను అందించడంలో తమ బాధ్యత పెరిగిందన్నారు.

ఘనంగా ఉగాది ఉత్సవాలు : డొక్కా

ప్రజాశక్తి - తుళ్లూరు

ఈనెల 9వ తేదీన ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా వైసిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ చెప్పారు. శనివారం ఆయన రాజధాని ప్రాంతం వెంకటపాలెం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఉగాది ఉత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. వెంకటపాలెంలో ఉగాది ఉత్సవాల అనంతరం వేంకటేశ్వర స్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ముగిశాక ప్రచారం ఉధృతం చేస్తామని చెప్పారు. ఎంపి అయినా ఎమ్మెల్యేగానైనా పోటీ చేయడానికి సిద్ధమని చెప్పిన మీకు టిక్కెట్ ఎందుకు దక్కలేదని అడగ్గా 'టిక్కెట్లు దక్కడం.. దక్కక పోవడం రాజకీయాలలో మామూలే..' నన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయుడు నాగేశ్వర రావు, మాదల వెంగల రెడ్డి, జమ్ముల శ్రీనివాసరావు, భోగినేని అప్పారావు, గంజిమాల రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

నేడు 'స్ఫూర్తి ప్రదాతలు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని మంగళగిరి సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు మంగళగిరి వీటిజేయం అండ్ ఐవిటిఆర్ డిగ్రీ కళాశాలలో స్ఫూర్తి ప్రదాతలు పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు తెలిపారు. శనివారం మంగళగిరి ఎన్‌సిపి రోడ్డులోని రేఖా కృష్ణార్జున నివాసంలో మీడియాతో మాట్లాడారు. ఈ పుస్తకంలో తమ జీవితం ద్వారా సమాజానికి స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తుల గురించి సాహితీ విమర్శకులు అబ్దుల్ రజాహుస్సేన్ రూపొందించారన్నారు. ముందుగా ఉగాది సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో సికె జూనియర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ మంచా విజయమోహన్రావు, ప్రగతిశీల కవి శ్రీ గోలి మధు, ప్రజా నాట్యమండలి కళాకారులు శ్రీ కంచర్ల కాశయ్య, శ్రీ సిందే బాల కృష్ణ, శ్రీ చిలక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్, వికలాంగుల ఓటర్ల

హోం బ్యాలెట్ సర్వే

ప్రజాశక్తి- చేబ్రోలు



సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఫారం 12 డి ప్రకారం హోం ఓటింగ్‌కు అర్హులైన ఓటర్ల సర్వే మండలంలో నిర్వహించడం జరుగుతుందని సెక్టార్ ఎన్నికల అధికారి జి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సర్వే ప్రక్రియలో ఇంటి వద్ద ఉంటే 85 సంవత్సరం నిండిన వృద్ధులు, వికలాంగులకు అవకాశం కల్పిస్తామన్నారు. సర్వే నిర్వహణలో పాటించవలసిన విధివిధానాల గురించి పోలింగ్ కేంద్రాల అధికారులకు క్షేత్ర స్థాయిలో బిఎల్‌ఒలతో కలసి అవగాహన కల్పించామన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి ఓటేయండి

ప్రజాశక్తి - కొల్లిపర



సంక్షేమము అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని తెనాలి శాసనసభ్యులు అన్నా బత్తుని శివకుమార్ తనయుడు అఖిల్ గణేష్ అన్నారు. శనివారం కొల్లిపరలో రాబోయే ఎన్నికల్లో శాసనసభ్యులుగా అన్నాబత్తుని శివకుమార్ గెలుపు కోసం గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని సూచించే పాంప్లెట్లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అన్నాబత్తిని శివకుమారుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమ వరం పద్మావతి, సర్పంచ్ పిల్లి రాధిక, మండల పార్టీ అధ్యక్షులు అవుతూ పోతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భీమవరపు శివకోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, నెర్ల కుటుంబ రెడ్డి, కళ్ళం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జై భారత్ నేషనల్ పార్టీని ఆదరించండి

ప్రజాశక్తి - చేబ్రోలు

జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వివి లక్ష్మీనారాయణ పార్టీ తరపున రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత 48 ఎమ్మెల్యే అభ్యర్థుల్ని, 6 పార్లమెంటు అభ్యర్థుల్ని ప్రకటించడం జరిగిందని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి వరికుంట రోశయ్య విలేకర్ల సమావేశంలో శనివారం తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేమూరు, వినకొండ, మాచర్ల, తెనాలి, పొన్నూరు, నియోజకవర్గాల అభ్యర్థుల ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ విషయమై జేడి లక్ష్మీనారాయణ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల పక్షాన నిరంతరం పనిచేస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి ఉపాధి అందేలా ప్రతి పంచాయతీల్లో మధ్యతరహా పరిశ్రమలు ప్రతి నియోజకవర్గానికి ఒక భారీ పరిశ్రమ కొత్తగా పట్టణ ఉపాధి హామీ పథకం అమలు చేస్తామన్నారు. పట్టణానికి 50 ఎకరాల డంపింగ్ యార్డ్ వ్యర్థాల నుంచి సంపద సృష్టి మురికినీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు, ఇలా అభివద్ధి పథంలో నియోజకవర్గాన్ని నడిపిస్తామని అన్నారు. 25 సంవత్సరాల టిడిపి ప్రభుత్వంలో ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాడి రైతులు అడ్డుపెట్టుకొని సంఘం డైరీ సంఘం డైరీ స్థలాలను ఆక్రమించుకొని సంపాదించిన వందల వేలకోట్లతో ఈరోజు ఓట్లు కొనే పరిస్థితి చూస్తున్నాం అన్నారు. కొత్త అభ్యర్థిగా మరలా అంబటి మురళీకృష్ణ సేవా కార్యక్రమాల పేరుతో పేదలను వంచించడానికి అక్రమ సంపాదన కోసం వందల కోట్లు పెట్టి నియోజకవర్గ ప్రజలను కొనడానికి సిద్ధమవుతున్న పరిస్థితి ప్రజలు గమనించాలన్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తనను గెలిపించాలని అయన కోరారు.



తెనాలి-విజయవాడ రోడ్డులోని ఆవుల మంద

మేత కోసం... మైళ్ల కొద్దీ ప్రయాణం...

శ్రీశైలం నుండి ఆవుల మందను తరలించిన కాపరులు

ప్రజాశక్తి-తెనాలి

నోలు లేని మూగజీవాలకు ఎంత కష్టమొచ్చిందో.. మేత కోసం మైళ్ళ కొద్దీ ప్రయాణిస్తున్నాయి. కాలే కడుపుతో ఆవురావురు మంటూ ఎర్రని ఎండలో తెనాలి-విజయవాడ రోడ్డులో దాదాపు వెయ్యికిపైగా ఉన్న ఆవుల మంద కనిపించింది. శ్రీశైలం ప్రాంతం నుంచి మేతకోసం వలస వచ్చినట్లు కాపరులు చెప్పారు. వేసవిలో ఆ ప్రాంతంలో దాదాపుగా మేత లభించదని, ఫలితంగా ఈ ప్రాంతానికి ప్రతిఏటా వలస వస్తున్నట్లు చెప్పారు. దాదాపు మూడు నెలలు ఈ ప్రాంతంలోనే వాటిని పోషించుకుంటామంటున్నారు. పగలంతా అక్కడక్కడా కాళీగా ఉన్న పొలంగట్లపై మూగజీవాలు పొట్టపోసుకుంటాయని, రాత్రి వేళ రైతుల చొరవతో పొలాల్లో సేదతీరటం ద్వారా పొలాలకు ఎరువుకూడా లభ్యమౌతుందని చెప్పారు.

రోటరీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ మాసం



బహుమతులు పొందిన విద్యార్థులతో పావులూరి రాంబాబు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్క పౌరునిపై ఉందని తెనాలి రోటరీ క్లబ్ అధ్యక్షులు పావులూరు రాంబాబు అన్నారు. రోటరీ పర్యావరణ పరిరక్షణ మాసంలో భాగంగా స్థానిక ఐతానగర్ ఎన్‌ఎస్-ఎస్‌ఎమ్ పాఠశాల విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు రోటరీ క్లబ్ తరపున బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాంబాబు మాట్లాడుతూ భూమిపై నివసిస్తున్న ప్రతి జీవికి పర్యావరణం ద్వారా ముప్పు ఏర్పడుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై జాగ్రత్తలు తీసుకోకపోతే మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారనుందని తెలిపారు. పారిశ్రామిక ప్రక్రియలతో సహా పలురకాల మానవ కార్యకలాపాల నుండి విడుదలయ్యే కాలుష్య కారకాలు ప్రకతిలో మిళితమైన సున్నితమైన సమతుల్యతలపై వినాశక రమైన ప్రభావాలను చూపే ప్రమాద ముందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే రానున్న రోజుల్లో మానవ మను గడకు తిప్పలు తప్పవని పేర్కొన్నారు. రోటరీ జిల్లా న్యూ క్లబ్ చైర్పర్సన్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ విద్యా ర్థులు ఇప్పటినుంచే పర్యావరణ పరిరక్షణకై నడుం బిగించాలని లేకుంటే కాలుష్య కోరల్లో మానవాళి చిక్కుకునే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత విద్యార్థులపై ఎంతైనా ఉందని అన్నారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విజేతలు అమల, షేక్ సిద్ధిక్, పి మేఘన సీనియర్స్ విభాగంలో బహుమతుల విజేతలు కె ప్రసంగి, కె షైనీ, సిహెచ్ నవీన లకు రోటరీ క్లబ్ తరపున బహుమతులను అందజేసి అభినందించారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పరీక్ష ప్రోత్సాహాలుగా ప్యాడులను అందజేశారు. కార్యక్రమంలో రోటరి క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ ఈదర శ్రీనివాసరావు, సభ్యులు ఆలపాటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అంజయ్య, తదితరులు

స్పేస్ కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

అమెరికాలోని ఎన్ఎస్ఎస్ స్పేస్ కాంటెస్ట్-2024లో శ్రీచైతన్య వరుసగా 11వసారి వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచింది. సుమారు 28కిపైగా దేశాల నుంచి విద్యార్థులు పాల్గొన్న పోటీలో ప్రపంచ మొదటి ప్రైజ్-7 ప్రాజెక్టులు, రెండో ప్రైజ్-11, మూడోప్రైజ్-15, ప్రోత్సాహక -29 ప్రాజెక్టులు విజయం సాధించాయని సంస్థ ఏజీఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య తెలిపారు. ఈ పోటీల్లో 3 క్యాష్ అవార్డులను వరుసగా రెండో సంవత్సరం కూడా శ్రీచైతన్య సాధించిందన్నారు. గుంటూరు, శ్యామలా నగర్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు మాదాల రిత్వికరెడ్డి, పి.హర్షితశ్రియ, వి.మహేశ్వరి, సయ్యద్ అర్షియా సుల్తానా, మారెళ్ల జశ్విశ్రీకీర్తి ప్రియ, వజ్రాల దాక్షిణ్యరెడ్డి రూపొందించిన 'ఎంపీరియన్' ప్రాజెక్టు ప్రోత్సాహక బహుమతి కింద ఎంపికైనందుకు నూతలపాటి అంజయ్య ఆయా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సచ్చిదానందమూర్తి, స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ, డీన్ శివప్రసాద్, నాసా ఇన్‌ఛార్జి సుమతి తదితరులు పాల్గొన్నారు.



చలపతి ఫార్మసీ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో శనివారం బెంగుళూరు మెడి అసిస్ట్ ఇన్సూరెన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఎగ్జిక్యూటివ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ఎం.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మాడి ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కంపెనీ టీం లీడ్ ఎ.అంజన్, చైతన్య హాజరై ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొనగా, 16 మంది ఆఖరి రౌండ్‌కు అర్హత సాధించి ఉద్యోగార్హత పొందారు. ఉద్యోగాలు పొందిన విద్యార్థులు బెంగుళూరులోని మెడి అసిస్ట్ కంపెనీలో పనిచేస్తారని, వీరికి సంవత్సరానికి రూ.2.6 లక్షల వేతనం ఉంటుందన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు అభినందించారు.

విశ్రాంత మిలటరీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ కింద కీళ్ల మార్పిడి చికిత్స

ప్రజాశక్తి-గుంటూరు

మిలటరీ విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు క్యాష్‌లెస్ కింద మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సాయి భాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిలటరీ విశ్రాంత ఉద్యోగులకు వైద్యసేవలు అందించేందుకు సంబంధిత శాఖ నుంచి అనుమతులు మంజూరు అయ్యాయన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు ఫణంగా పెట్టి సేవలు అందించిన విశ్రాంత ఉద్యోగులకు వైద్య సేవలు అందించే అవకాశం రావటం అదృష్టమన్నారు. ఖరీదైన మోకీలు, తుంటి మార్పిడి ఆపరేషన్‌లను క్యాష్‌లెస్ కింద అందించే ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నరేంద్రరెడ్డి సూచించారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు, తదితరులు

ఎస్‌బిఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి సర్కిల్, గుంటూరు మాడ్యూల్ వారు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం గుంటూరు మెయిన్ బ్రాంచి ఎటిఎం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లనిత్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. పాదచారులకు, ద్విచక్రవాహనదారులకు, మండుటెండలో వారి దాహార్తిని తీర్చే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గుంటూరు బ్రాంచి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు, గుంటూరు మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎన్.శ్రీనివాసాచార్యులు సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఎజిఎం కోటిరెడ్డి, నరేంద్రకుమార్, అసిస్టెంట్ ట్రెజరర్ రంగసాయి, గుంటూరు రీజనల్ సెక్రెటరీ ఇబ్రహిం, సొసైటీ ప్రెసిడెంట్ కృష్ణమోహన్, లోకల్ సెక్రెటరీలు రాజశేఖర్, సంపత్‌కుమార్, ఖలీల్, కాశీవిశ్వనాథ్‌తోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు



జిల్లాలో సాధరణ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బంధీగా అమలు జరిగేలా నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన స్టాట్యూటరీ బృందాలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు తనిఖీలు నిర్వహించేలా రిటర్నింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల అంశాలపై జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఓటర్ల దరఖాస్తుల పరిష్కారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, సీవిజిల్, ఇతర ఫిర్యాదుల పరిష్కారం, స్టాట్యూటరీ బృందాలు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు సీజ్ చేసిన నగదు, మద్యం, ఇతర వస్తువులు తదితర అంశాలపై ముఖేష్ కుమార్ మీనా జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సంయక్త కలెక్టర్ జి.రాజ కుమారి, గుంటూరు తూర్పు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, తెనాలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తెనాలి సబ్‌కలెక్టర్ ప్రఖార్ జైన్, డిఆర్ఒ పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఓటరు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో విచారించి నిర్దేశిత సమయానికి సక్రమంగా పరిష్కరించేలా ఈఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ప్రలోభపరిచేందుకు అక్రమంగా తరలిస్తున్న, నిల్వ చేసిన నగదు, మద్యం, ఇతర ఉచిత బహుమతులను అరికట్టేందుకు నిరతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సీ విజిల్, ఇతర ఫిర్యాదులపై వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలను తొలగించేందుకు నిర్దేశిత ఎస్ఓపీ ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదికలు ఎప్పటికప్పుడు అందించాలన్నారు. జిల్లాలో పోలీస్ చెక్‌పోస్టులతో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. సీజర్స్‌పై గ్రీవెన్స్ రీడ్రసల్ కమిటీకి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనల నివేదికలు నిర్దేశిత నమూనాలో రాష్ట్ర ఎన్నికల సంఘానికి అందించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, నోడల్ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన వేగవంతం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కమిషనర్

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనను 3 రోజుల్లో పూర్తి చేయాలని, ఏఆర్ఓలు తమ పరిధిలోని ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి ఆదేశించారు. శనివారం కమిషనర్ చాంబర్‌లో ఏఆర్ఓలు, ఇంజినీరింగ్, ఎన్నికల విధులు కేటాయించబడిన సూపరింటెండెంట్లతో ఎన్నికల ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అండ్ ఆర్ఓ మాటాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులైన ర్యాంప్‌లు, ఓటర్ల రాకపోకలకు వీలుగా బ్యారీకేడింగ్, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాల కల్పనను ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో 3 రోజుల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఈఈ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులకు సంబంధించి అవసరమైన రిపోర్టులు ఏరోజుకి ఆరోజే పంపాలన్నారు. ఓటర్లకు ఓటుపై అవగాహన కల్పించేలా, పోలింగ్ శాతం పెరగడానికి తీసుకోవాల్సిన చర్యలపై బిఎల్ఓలకు, పోలింగ్ నిర్వహణపై అధికారులకు త్వరలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈవిఎంల కమిషనింగ్ కేంద్రంలో విద్యుత్, పార్టీషన్, మార్కింగ్ వెంటనే పూర్తి చేయాలని డిఈఈని ఆదేశించారు. వాహనాలు, ర్యాలీలు, ప్రచార సభలకు సంబంధించి మంజూరు చేసిన అనుమతులపై, ఎక్స్పెండీచర్ కమిటీ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎవరికీ మినహాయింపు లేదని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలను సెక్టోరల్ అధికారులు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఏఆర్ఓలు కూడా నియోజ కవర్గంలో ర్యాండంగా కొన్ని పోలింగ్ కేంద్రాల ను పరిశీలించాలన్నారు. సమావేశంలో ఏఆర్ఓ లు సునీల్, భీమరాజు, వెంకటలక్ష్మీ, సెక్టోరల్ అధికారి సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఈఈలు సుందరామిరెడ్డి, ఎక్స్పెండీచర్ టీం గని, సిఎం ఓహెచ్ డాక్టర్ ఆషా, ఎంహెచ్ఓ మధుసూదన్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కెఎల్‌యులో అంతరంగిక భద్రత - ఎదురవుతున్న సవాళ్లు సదస్సు

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

సమాజంలో అంతర్గతంగా జరుగుతున్న నేరాలన్నింటికీ మనుషుల అంతరంగంలో చోటు చేసుకుంటున్న విపరీత ధోరణులే ప్రధాన కారణంమని, వ్యక్తిగత నేరాలు, వ్యవస్థాగత నేరాలు సమాజంలో తగ్గు ముఖం పట్టాలంటే ప్రతి వ్యక్తికీ తమ జీవిత లక్ష్యం, దేశ పౌరునిగా దేశం పట్ల బాధ్యత వంటి విషయాలపై స్పష్టమైన అవగాహన పెరగాలని రాష్ట్ర మాజీ డిజిపి. డాక్టర్ ఎం. మాలకొండయ్య తెలిపారు. శనివారం కె.ఎల్. డీమ్డ్ యూని వర్సిటీలో బి.ఎ.ఐ.ఎ.ఎస్ విభాగం ఆధ్వర్యంలో అంతర్గత భద్రత - సవాళ్ళు, పరిష్కా రాలు అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాలకొండ య్య ప్రసంగించారు. మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు వంటి అంశాలను బూచిగా చూపి ఆ ముసుగులో నేరాలకు పాల్పడే వారు కొందరైతే, నేరాన్ని వృత్తిగా చేసుకుని జీవించేవారు మరికొందరుంటారని అన్నారు. ఇలాంటి అంశాలపై యువత అప్రమత్తంగా వుండా లన్నారు. ప్రతీ నిత్యం వ్యాయామం, ప్రాణా యామం చేయటం అలవాటుగా మార్చుకోవాలన్నారు. దీనివలన శరీరము, మనసు రెండూ నేం ప్రవత్తికి దూరంగా ఉంటాయని, స్వార్ధము, అసూయ, దురాశ వంటి భావజాలము పట్ల మనసు ఆకర్షితమవడం తగ్గుతుందన్నారు. ఇదే అంతర్గత భద్రతకు అసలైన మందన్నారు. ఉపన్యాసం అనంతరం అనేకమంది విద్యార్థులు మాజీ డి.జి.పిని పలు రకాల ప్రశ్నలడిగి తమ సందేహాలను నివత్తి చేసుకున్నారు. కార్యక్రమానికి బి.ఎ.ఐ.ఎ.ఎస్ విభాగ అధిపతి డా.బి.శివనాగయ్య అధ్యక్షత వహించి సుమారు 4 దశాబ్దాల తన వృత్తి జీవితంలోని సంఘటనలను మేళవించి ఉపన్యసి ంచిన డాక్టర్ మాల కొండయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి పార్థసారథి వర్మ ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కే సుబ్బారావు, ఎంహెచ్ ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విభాగ ఉపాధిపతి డాక్టర్ .కె.అనిల్ కుమార్, మునీష్,డా, ప్రజాపతి, ఆర్.సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాలకొండయ్య